Publication: Eenadu

Date: Thursday, 22nd January, 2015

Edition: Hyderabad

# 'హ్యాపీ ఇండియా' ప్రాజెక్టుకు నగరం నుంచి నాలుగు బృందాలు



ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులతో ప్రతినిధులు

**బంజారాహిల్స్, న్యూస్‌టుడే:** ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హ్యాపీ ఇండియా' ప్రాజెక్టుకు సంబంధించి, హైదరాబాద్ నుంచి 'సంస్కృతి ది స్కూల్' పాఠశాలకు చెందిన రోరింగ్ సోల్జర్స్, శ్రద్ధ, చాంప్స్, ఇండియన్ యంగ్‌స్టర్స్ అనే నాలుగు విద్యార్థి బృందాలను ఎంపిక చేసినట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ అధికారి (సీఎంవో) మోహిత్ రోచ్‌లానీ తెలిపారు. బంజారాహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో 'హ్యాపీ ఇండియా'..(యంగ్ ఛేంజ్ మేకర్స్ ఇండియా) ప్రాజెక్టుకు వివరాలను ఆయన వెల్లడించారు. సమాజ హితమైన మార్పును తెచ్చేందుకు, విద్యార్థుల్లో చైతన్యం కలగజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. విద్య, ఆరోగ్యం, ఇంధన పొదుపు, భద్రత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో విద్యార్థి బృందాలు తమ ఆలోచనలను వెల్లడించారని చెప్పారు. దేశవ్యాప్తంగా 500 పాఠశాలల నుంచి 250 విద్యార్థి బృందాలు పాల్గొని 1000కు పైగా ఐడియాలు అందజేసినట్లు చెప్పారు. అంతిమంగా 25 బృందాలను ఎంపిక చేశామని, వీటిలో సరూర్‌నగర్ ప్రాంతానికి చెందిన 'సంస్కృతి ది స్కూల్' పాఠశాల నుంచి నాలుగు బృందాలు ఉన్నాయన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన ముంబయిలో నిర్వహించే ఫైనల్స్‌లో అన్ని విద్యార్థి బృందాల ప్రదర్శన ఉంటుందన్నారు.

A Joint Venture of
Bank of Baroda
Legal & General
Andhra Bank